


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 23 మే 2025 6 పేజీలు




# గిడ్డంగులను సందర్శించిన కలెక్టర్

## - బియ్యం నిల్వలను వేగంగా తరలించాలని ఆదేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో గల మార్కెట్ కమిటీ గిడ్డంగులతో పాటు గుండారం శివారు లోని స్టేట్ వేర్ హౌజ్ కార్పొరే షన్‌కు చెందిన గిడ్డంగు లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. గోడౌన్లలో బియ్యం నిల్వలు, ధాన్యం బస్తాలను భద్రపరుస్తున్న తీరును గమనించారు. ఎన్ని రైస్ మిల్లుల నుండి ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిగిన బియ్యం నిల్వలు గోడౌన్లకు చేరాయి, ఇంకా ఎన్ని నిల్వలు రావాల్సి ఉంది, వాటి నాణ్యత పరిశీలన, లాటింగ్ ప్రక్రియలను ఎలా నిర్వహిసు న్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, బియ్యం, ధాన్యం నిల్వలను గిడ్డంగులకు వేగవంతంగా తరలించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో బియ్యం, ధాన్యం బస్తాలు తడిసిపోకుండా యుద్ధప్రాతిపదికన వాటిని గోడౌన్లకు తరలించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్లలో లీకేజీలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా సరిపడా సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిం చాలని అన్నారు. ఆయా గిడ్డంగులలో అందుబాటులో ఉన్న స్థలం పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చూడాలని, బియ్యం, ధాన్యం బస్తాల తరలింపు సమయంలో వర్షాల వల్ల తడిసి పోకుండా టార్పాలిన్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచిం చారు. కాగా, గిడ్డంగుల వద్ద బియ్యం నిల్వలను అన్లోడింగ్ చేయించడంలో కాంట్రాక్టర్ అలసత్వ వైఖరిని గమనించిన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు కాంట్రాక్టరుపై నిబంధనలకు అనుగుణంగా చర్యలకు సిఫార్సు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ సెక్రెటరీ అపర్ణ, గోడౌన్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

### అకాల వర్షాలకు

# తడిసి ముద్దైన వరి పంట

## - లింగాపూర్ గ్రామంలో ఆరబోసిన వడ్లలో మొలకలు

## - లబోదిబో మంటున్న రైతన్న

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో బంగాళాఖాతంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో రైతన్నలు ఏమీ చేయలేని పరిస్థితిలో గందరగోళంలో పడ్డారు. ఈ విషయమై ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకున్న నాథుడే లేదు రైతులకు కార్బన్ కవర్లు అందజేయడంలో విఫలమయ్యారు. దాదాపు రైతులు చేతికొచ్చిన వరి పంటను కొనుగోలు కేంద్రానికి తరలిస్తుండగా గురు వారం రోజున కురిసిన భారీ వర్షానికి అతలాకుతలంగా ఆర బోసిన వడ్లు ఏరులై పారుతున్న నీటిలో కొట్టుకపోయిన సంద ర్భాల్లో కోకోల్లలు. ఏ రైతన్నను పరామర్శించిన దిగులుతో నష్టపో యిన వరి పంటకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలని ప్రభుత్వం సాను కూలంగా స్పందించి ముందుకు రావాలని అన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేకున్నా సమయానికి డబ్బులు ఇవ్వ కుండా లేట్ అయిన పర్వాలేదు కానీ రైతన్నలకు నష్టపరిహారం చెల్లించక తప్పదు. అకాల వర్షాలకు పేద మధ్యతరగతి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ సందర్భంగా చెప్పగలరు ఉదాహరణకి లింగాపూర్ రైతులు ఆరబోసిన వడ్లను వర్షంతో తడిసి వాటి నుండి మొలకలు వచ్చాయని పలువురికి చూపిస్తున్నారు. నిజం తెలుసుకున్న (మిగతా 2లో)





### తడిసిన ధాన్యంతో

# రైతుల నిరసన

## - కెనాల్ బ్రిడ్జిపై రాస్తారోకో

## - వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్

**సూర్య. ఆర్మూర్ ప్రతినిధి**

వరి ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల తడిసి ముద్దయ్యాయని రైతులు ఆరోపించారు. తడిసిన ధాన్యంతో కెనాల్ బ్రిడ్జిపై రాస్తారోకో నిర్వహించారు. రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతులు పండించిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని 63వ నెంబర్ జాతీయ రహదారి కెనాల్ బ్రిడ్జిపై గురువారం రైతులు నిరసనకు దిగారు. రాస్తా రోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు వచ్చి హామీ ఇస్తే తప్ప కదిలేది లేదని భీష్మించారు. దీంతో జాతీయ రహదారి ఇరువైపుల భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.వెంటనే తడిసిన ధాన్యం కొనుగోలు చేసి పరిహారం అందించాలని

### భూ భారతి సర్వే పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో గురువారం భూ భారతి సర్వే డెస్క్ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీ లించారు.భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ కింద మండలంలోని 25 గ్రామా ల్లో రైతు సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు.అట్టి సదస్సులలో పలు సమస్యలకు సంబంధించి 4225 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో 4100 దరఖాస్తులను పరిశీలించి, సర్వే చేయడం జరిగాయని పేర్కొన్నారు. డెస్క్ వర్క్ ను వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి,ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్, తహసీల్దార్ సురేష్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



### జిల్లా కలెక్టర్ కార్యాలయంలో

# భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది**

గురువారం నాడు జిల్లా ప్రముఖ దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను ప్రభుత్వం తరఫున ఘనంగా నిర్వహిం చారు.జిల్లా కలెక్టర్, కామారెడ్డి జిల్లాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ జన్మదినం సందర్భంగా పుష్పాలంకరణ తో కలెక్టరేట్ నందు అధికారి కంగా జరుప బడినది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రసంగిస్తూ భాగ్యరెడ్డి వర్మ జీవిత విషయాలను తెలుపుతూ వారు చేసిన సామాజిక కార్యక్రమాలను, ఆదిహిందూ ఉద్యమాన్ని ప్రారంభించి అణగారిన వర్గాల హక్కులు, గుర్తింపుల కోసం పోరాటం సాగించారనీ, గాంధీ గారితో కూడా సన్నిహిత సంబందాలు కలిగి వున్నారు అని , నిజాం ప్రభుత్వం లో అడ్వైసర్ కూడా పని చేశారు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమానికి రజిత, ఎస్సి కార్పొరేషన్ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, ఇతర జిల్లా అధికారులు , జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్, సహాయ సంక్షేమ అధికారులు , వసతి సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు తడిసి ముద్దైన వరి పంట

(మొదటి పేజి తరువాయి)

సూర్య అక్కడికి వెళ్లి వారిని పరామర్శించి ప్రత్యక్షంగా తిలకించి మొలకెత్తిన వడ్ల విత్తనాలు ఏమి చేయాలని దుస్థితిలో ఉన్నారని వారు తెలిపారు. ఒక లింగాపూర్ లోనే కాదు జిల్లాలో దాదాపుగా వర్షాలు తీవ్రంగా పడ్డ ప్రాంతాల్లో వార్డులు కల్లాలలో ఆరబోసిన వారందరి పరిస్థితి ఇదే విధంగా ఉందని వారు తెలిపారు. జిల్లా స్థితిని ప్రభుత్వం మరోసారి ఆలోచించాలని పలువురు మేధావులు కోరుతున్నారు అకాల వర్షాలతో చాలా పంటలు దెబ్బతిన్నాయని రైతులు వాపోయారు. చిన్న చిన్న పంటలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని టమాటా రైతులు మిర్చి రైతులు మొక్కజొన్న రైతులు రాబోతున్నారు. ప్రభుత్వమే రైతుల ప్రభుత్వం చెప్పుకోస్తున్న కాంగ్రెస్ నాయకులు రైతులకు చేస్తున్న మాత్రమేనని ఇటువంటి చేకూర్చలేదని కేవలం రైతు రుణమాఫీ చేసినంత మాత్రాన రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు కావున వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని అలాగే మాతోపాటు చిన్న సన్నకారు రైతుల పరిస్థితి కూడా అలాగే ఉందని వారిని కూడా ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కురిసిన వర్షాలకు కారణంగా దెబ్బతిన్న పంటను కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక తయారు చేసి పంపాలని పలువురు మేధావులు కోరుతున్నారు ఈ నివేదిక తరపున ఆ ఫోటోలను చూసి తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు రైతుల పరిస్థితులను స్థితిగతులను అర్థం చేసుకొని కొంతైనా ఆర్థిక సాయం చేస్తారని పలు రైతులు అంటున్నారు కనుక రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఈ విషయంలో చూపాలని ఆరు వేడుకుంటున్నారు ఏది ఏమైనా రైతులను ప్రతి బ్రతికించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

## - ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు.

**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఇండ్లు లేని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆయన గురువారం సాయంత్రం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇల్లు లేని నిరుపేదల కలలు సాకారం చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. సొంత ఇంటి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన



నిరుపేదలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుండటంతో గ్రామీణ పేద ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో అధికారులు గానీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గానీ కాంగ్రెస్ నాయకులు గానీ ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాగిరెడ్డిపేట మండలంలో 389 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రావు, డీఎల్పీవో సురేందర్, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రజిత వెంకటరాంరెడ్డీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు విట్టల్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కిష్టయ్య, యాదగిరి, మురళి గౌడ్, ఇమామ్, శ్రీరామ్ గౌడ్, సురేందర్ గౌడ్, కిష్టయ్య ,గులాం హుస్సేన్, షాహెద్, సాయ గౌడ్, ఆరిఫ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షం

## - తడిసి ముద్దయిన ధాన్యం

**సూర్య మోర్తాడ్**

మోర్తాడ్ మండలం పరిధిలో గత రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తూన్న వర్షానికి రోడ్లు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. మొన్నటివరకు ఎండలు మండిపోవ డంతో, ఇబ్బందులు పడ్డ ప్రజలు, ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెవెన్యూ డిప్యూటీ తహసిల్దార్ సుజాత అందించిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి కురిసిన వర్షం 18.2 మిల్లీమీటర్లు కాగా, బుధవారం నుండి గురువారం వరకు ఏకధాటిగా వర్షం కురుస్తూనే ఉంది. గురువారం ఉదయం వరకు 30.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన ట్లు రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. గురువారం ఉదయం నుండి కూడా సాయంత్రం వరకు మధ్య మధ్య చిరుజల్లులతో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. వర్షాకాలంలో పడ్డట్టుగానే మే చివరి వారంలోనే వర్షాలు కురవడంతో వాతావరణం చల్లబడిందని చెప్పవచ్చు. అయితే అనుకోకుండా ఒకేసారి భారీ వర్షాలు కురవడంతో రోడ్లపై కళ్లాలలో ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు తెగ ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం రాత్రి వరకు కూడా వర్షపు ఛాయలు కనిపించలేదు.



అయితే బుధవారం వేకువజామున ఒక్కసారిగా కుండపోత వర్షం ప్రారంభమై ఉదయం 10 గంటల వరకు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో కళ్లాల్లోనూ రోడ్ల పైన ఆరబెట్టుకున్న వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు అనేక కష్టాలు పడ్డారు. మోర్తాడ్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలోనూ రైతులు ధాన్యాన్ని కుప్పలు చేసి, పాల్తలిన్ కవర్లతో కప్పేశారు.



గ్రామాలలో రహదారులపై ఆరబెట్టిన ధాన్యం మాత్రం చాలావరకు తడిసిపోయిందని, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాతావరణ శాఖ స్పష్టం చేయడంతో, రైతులు అట్టి ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

### పంటల సాగుకు సిద్ధం

ఇదిలా ఉండగా ఒక్కసారిగా మే చివరి వారంలోనే భారీ వర్షాలు కురవడంతో రైతులు పంట సాగుకు సమయతమవుతున్నారు. ఇప్పటికే సోయా, విత్తనాలను కొనుగోలు చేసి రైతులు సిద్ధంగా ఉంచుకున్నారు. మొక్కజొన్న, సోయా, పంటల సాగుకు ప్రస్తుత వర్షం సరిపోతుందని, విత్తనాలు నాటుకోవచ్చని, రైతులు అభిప్రాయ పడుతున్నారు. మే నెలలో కురవాల్సిన సాధారణ వర్షపాతం కంటే రెండు రోజుల పాటు కురిసిన వర్షం ఎక్కువగా నమోదయిందని రెవిన్యూ అధికారులు అంటున్నారు.

# మున్సిపల్ సిబ్బంది బాధ్యతతో పని చేయాలి

## - మున్సిపల్ కమిషనర్.

**సూర్య - మోపాల్,**

నగరంలో మున్సిపల్ సిబ్బంది బాధ్యతతో పని చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ఆదేశించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలం నేపత్యములో అధికారులంతా అప్రమతంగా ఉండాలని ఆదేశించారు. మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా జరపాలని సూచించారు. వర్షకాలంలో వ్యాధులు సంక్రమించకుండా ఉండాలంటే మున్సిపల్ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు. అలాగే ఇంజనీరింగ్ విభాగం అధికారులు లోతట్టు ప్రాంతల్లో పర్యటించాలని ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, సానిటర్ ఇన్స్ పెక్టర్, జవాన్లు తదితరులు ఉన్నారు.



# దళిత వైతాళికులు,సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

## - పాల్గొన్న జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

దళిత వైతాళికులు,సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్యారెడ్డి వర్మ గారి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగానివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.పీ భాగ్యరెడ్డి వర్మ స్ఫూర్తిదాయక జీవితం, దళితుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, సమాజంలో ఆయన పాత్రను వివరించారు. స్వాతంత్ర్యం రాకముందే దళితుల సమాన హక్కుల కోసం పోరాడి, అనేక దళిత బాలికల పాఠశాలలు స్థాపించి వేలాది విద్యార్థులకు విద్య అందించిన మహనీయుడని గుర్తుచేశారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి , డీఎస్పీలు మదన్లాల్ , యాకూబ్ రెడ్డి , ఏఓ ఎండి. అప్సర్, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# పరుమల్లలో పెద్దమ్మకు అంగరంగ వైభవంగా బోనాలు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పరుమల్ల గ్రామంలో పెద్దమ్మకు ముదిరాజ్ కులస్తులు గురువారం అంగరంగ వైభవంగా బోనాలు తీశారు.ముదిరాజ్ ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లికి ముదిరాజ్ లు ఇంటికో బోనం తీసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా పెద్దమ్మ ఆలయం వరకు తీసుక వెళ్లి నైవేద్యంతో కూడిన బోనాలను అమ్మవారికి సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో తమ గ్రామాన్ని చల్లంగా చూడాలని కోరుకున్నారు.తమను తమ పిల్లలు చల్లంగా చూడాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు సాయికుమార్,పరుమల్ల ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు ఈర్ల శ్రీనివాస్, సాయికుమార్, చంద్రబాబు.సంగమేశ్వర్,కోడపోయిన శ్రీనివాస్, ముదిరాజ్ పెద్దలు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫుట్బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అంద చేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య ఇంధూర్:**

విద్యతో పాటు మానసిక ఒత్తిళ్లను అధిగమించే ఒదుకు క్రీడలు ఎంత దోహదపడతాయని బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో జిల్లాకు ఓ ప్రత్యేక స్థానం ఉండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ఉమెన్స్ కళాశాల మైదాన ప్రాంగణ ంలో మహిళ ఫుట్బాల్ లీగ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు ప్రథమ,ద్వితీయ, స్థానాలకు సంబంధించి బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో రాణిస్తున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మహిళ క్రీడమణులు తమ సత్తాను చాటుతూ జిల్లాను ఉన్నత స్థానంలో నిలపడం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా క్రీడలకు ప్రోత్సాహనం దించడ మే కాకుండా తెలంగాణ రాష్ట్రస్థాయి క్రీడలను ప్రోత్సహిస్తూ 350 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయనున్నట్లు సీ.ఎం రేవంత్ రెడ్డి చెప్పడం పై ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో క్రీడాకారులకు కొరవలేద ని,వారిలోని క్రీడా స్ఫూర్తిని కనబరిచేందుకు వారి వారి తల్లిదండ్రులతో పాటు క్రీడా సంఘాలు అహర్నిశలు కృషి చేయడాన్ని ఆయన



కొనియాడారు. ఇటీవల జాతీయస్థాయిలో జిల్లా నుండి గుగోలోత్ సౌమ్య ఫుట్బాల్ క్రీడలో తన స్థానాన్ని పదిలం చేసుకోవడాన్ని అభినందిస్తున్నామన్నారు. జిల్లాలో క్రీడాకారులకు తగిన సదుపాయాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని దీనికి సంబంధించి కోచ్ లను, తగు ఆట స్థలాన్ని కేటాయించేందుకు తన వంతుగా ప్రభుత్వానికి నివేదికనందిస్తానని హామీ ఇచ్చారు. ఫుట్బాల్ అనేది ఒక జట్టు అని జట్టులో ఉన్నవారు ఒకరికొకరు ప్రోత్సాహక రంగా ఉంటూ ఐక్యతతో రాణిస్తే గెలుపు తధ్యమని తమ భావాన్ని వ్యక్తం చేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని తెలిపారు. అనం తరం తెలంగాణ ఉమెన్స్ ఫుట్బాల్ లీగ్ కన్వీనర్ కవితా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్త ంగా ప్రతి ఏటా ఈ ఫుట్బాల్ క్రీడలనునిర్వహిం చడం జరుగుతుందన్నారు. తమ క్రీడామణులు వారి వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఫుట్బాల్ క్రీడలో రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ స్థాయిని పదిలం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని,అలాగే వివిధ క్రీడా సంఘాల వారితోపాటు కోచ్ ల ప్రాధాన్యత ఎంతగానో దోహదపడుతోందని వివరించారు. సీ.ఎం రేవంత్ రెడ్డి కూడా ఫుట్బాల్ క్రీడాకారులని, తమ అసోసియేషన్ తరఫున సీ.ఎంను కలవగా ఫుట్బాల్ క్రీడకు సంబంధించి రాష్ట్రంలో ని హైదరాబాద్ లో గల ఎల్బి స్టేడియాన్ని ఫుట్బాల్ క్రీడా మైదానంగా తీర్చి దిద్దుతామని చెప్పడం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేస్తున్నామన్నారు. ఫ్లడ్లైట్ల వెలుతురులో జిల్లా కేంద్రంలో ఈ క్రీడను నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయం అని తెలి పారు. సుమారు 8 రోజులపాటు 8 జట్లు ఈ క్రీడ లీగ్ పోటీల్లో పాల్గొన్నాయని, క్రీడాకారులకు ఎటు వంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని అన్ని విధాల సహాయ సహకారాలను అందించ మని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫుట్బాల్ క్రీడను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేందుకు తమ వంతుగా నిధులను కేటాయించి క్రీడాకా రులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ అహందన్, నుడా చైర్మన్ కేశ వేణు, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య, ఫుట్బాల్ సంఘం ప్రతినిధు లు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసులు నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి

# అప్పుడే నిజమైన ప్రజా సేవకుడు పోలీస్ అంటారు

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**27 సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి పదోన్నతులు జీవనశైలిని మార్చి మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి నిజాయి తీగా ప్రజలకు సేవలు అందించాలి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఏఎస్ఐ నుండి ఎస్ఐలుగా పదో న్నతి పొందిన 11 మంది పోలీసులు అభినం దించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి ఎస్పి పోలీస్ వ్యవస్థలో నిరంతరంగా సేవలంది ంచి పదోన్నతి పొందుతున్న కామారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ .ఎస్ లచ్చిరాం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎండిసిదికి బిగ్ రోడ్ పోలీస్ స్టేషన్






ఏఎస్ఐ ఏ మల్లారెడ్డి పెద్దకోటప్ప గారి పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ రాములు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి నర్సింలు గాంధారి పోలీస్టేషన్ ఎస్ఐ పి గణేష్ పిట్లం పోలీస్ స్టేషన్ ఎస్ఐ లింబాద్రి నారిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉమేష్ దోమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం చారి తాడువాయి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంజీవ్ హనుమ గౌడ్ ఇంటలిజెన్స్ లో ప్రస్తుతం ఎస్సైగా పొందిన పోలీసులు గురువారం జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ని కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు పదోన్నతి పొందిన పోలీసులు ఎస్పి పదోన్నతిశనాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను అన్నారు పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు పోలీస్ శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధులు పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిఎస్పీలు మదన్లాల్ యాకోబు రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రామేశ్వర్ పల్లి శివారులో వ్యవసాయ పొలాల వద్ద కేబుల్ వైర్ల చోరీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన 20 మంది రైతుల కు సంబంధించిన 30 బోరు మోటార్ల కేబుల్ వైర్లను బుధవారం గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. గురువారం రైతులు పంట పొలాలకు వెళ్లేసరికి కేబుల్ వైర్లు గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు గ్రామాభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేబుల్ వైర్ల చోరీ వల్ల రైతులకు నాలుగు లక్షల నష్టం వాటిల్లినట్లు, నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## భారీ వర్షాలకు కూలిన ఇండ్లు పరిశీలించిన రెవెన్యూ సిబ్బంది

**సూర్య- బిక్కనూర్**



బుధవారం సాయంత్రం నుండి గురువారం తెల్లవారుజాము వరకు మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి పట్టణంలో రెండు నివాస పు ఇండ్లు పాక్షికంగా కూలిపోయా యి. స్థానిక గిద్ద హరిజనవాడలో నివాసముండే కుసుల కంటి పోచమ్మ, పట్టణానికి చెందిన బసగళ్ల ఎల్లయ్య ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. విషయం తెలుసుకున్న ఆర్ ఐ బాలయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ కూలిన ఇండ్లను పరిశీలించి పంచనామా నిర్వహించారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు.

## ఘనంగా మాతమ్మ ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని గిద్ద హరిజ నవాడలో ఉన్న మాతమ్మ ఆలయ 24వ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యు లు స్థానిక గౌడ సంఘం నుండి ఘటం ఊరేగింపును డప్పు చప్పుల మధ్య ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టిన మిత్రుడికి ఘనసన్మానం

**సూర్య,లింగంపేట్**



కామారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్,ప్రస్తుతం తెలంగాణ జాగృతి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎదురుగట్ల సంపత్ గౌడ్ కు గురువారం చిన్ననాటి మిత్రులు అతనిని ఘనంగా సత్కరించారు.లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన ఎదురుగట్ల సంపత్ గౌడ్ బాల్యం నుండి తమతో కలిసి చదువు కున్న మిత్రుడు రాజకీయంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచెలుగా ఎదగడం సంతోషాన్ని కలిగించదని మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో మరింత ఎదగాలని ఆశా బావం వ్యక్తం చేస్తూ ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు,మిత్రులకు అందుబాటులో ఉంటూ తన వంతుగా సహకరిస్తానని అన్నారు. బాల్యమి త్రులతో సన్మానం పొందడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు ప్రముఖ చిత్రకారుడు ఖాసీమ్,పోకల సాయి రాం,జంగం నటరాజ్ నాగరాజు,దేవేందర్ గుప్తా,మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను పరిశీలించిన మండల విద్యశాఖ అధికారి

**సూర్య -బాన్సువాడ**



బాన్సువాడ మండలం బోర్లం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్ర మాన్ని గురువారం మండల విద్యాశాఖ అధికారి నాగే శ్వరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ 5 రోజుల వృత్యంతర శిక్షణ కోసం ఉపాధ్యాయులు ఇక్కడ నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అన్వయిం చేవిధంగాచూసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నైపుణ్యాలను మెరుగుపర చుకోవడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగప డుతుందని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీలు అయ్యాల సంతోష్, సుధాకర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, రవి కుమార్, వాజీద్ అలీ, పండరి, రాజశేఖర్ చౌదరి, అమృత్ వార్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో కార్పొరేట్ స్థాయి విద్య

**సూర్య- బిక్కనూర్**



ప్రభుత్వ పాఠశాలలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు, ఈ విషయాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయు లు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించేలా కృషి చేయాలని మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు కొనసాగుతున్న శిక్షణ శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా డిజిటల్ బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనాథ్, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది వైద్య సంపత్ ఉన్నారు.

### మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో
# సహా 27 మందికిపైగా మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండించండి

**- సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గత సంవత్సర కాలంగా మధ్యభారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండను కొనసాగిస్తున్నది. నిన్న 21/05/2025న చత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ పూర్ జిల్లాలోని అబూజ్ మాడ్లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు అలియాస్ బస్వరాజ్ తో పాటు 27మందికి పైగా మావోయిస్టులు మృతి చెందారు.శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదేపదే కోరింది.ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలనీ మేధావులు ప్రజాస్వామికవాదులు మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.అయినా కూడా నరేంద్ర మోడీ, అమిత్ షా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పైగా మధ్యభారతంలో నరమేధాన్ని తీవ్రతరం చేసింది.రోజు ఈ దేశ పౌరులను మావోయిస్టుల పేరుతో హత్య చేస్తూ పోతుంది. అడవుల నుండి మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసీలను ఖాళీ చేయించి అడవి సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది.ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి పారామిలిటరీ బలగాలను వెనుకకు రప్పించాలనీ ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచారణ జరిపించాలనీ, నిన్న బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు మరియు మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుంది.ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరుతున్నాం.జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులువెంకట్ గౌడ్ మూతిరామ్ నాయక్ కొత్త నరసింహులు పాల్గొన్నారువిప్లవ అభినందనలతో కందూరి చంద్రశేఖర్‌సిపిఎంపార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి.

# ట్రాన్స్కోలో హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థకు శ్రీకారం

**- ఎస్ ఈ శ్రవణ్ కుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వినియోగదారుల హెచ్ టి. 11 కెవి , 33 కెవి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశ పెట్టామని కామారెడ్డి సర్కిల్ సూపెరింటెం డింగ్ ఇంజనీర్ శ్రీ శ్రావణ్ కుమార్ తెలిపార .హెచ్ టి. 11 కెవి , 33 కెవి, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 కెవి వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి. ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కెవి వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి. ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు.ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు TGNPDCL పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో HT దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (UID) ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తులు TGNPDCL యొక్క సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ADE/కమర్షియల్‌లు అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు.. దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11కెవి , 33 కెవి ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని , ADE/కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు. 33 కెవి మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు.ఇక 33 KV ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత CE/కమర్షియల్ & RAC/TGTRANSCO కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది. 11కెవి వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు రిమార్క్‌లు వినియోగదారునికి SMS రూపేణా పంపబడుతుంది. అలాగే 33 కెవి, ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు .సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు SMS రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు .

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహిం చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని ప్రధాన సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి అదనపు కలెక్టర్ అంకిత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని ఆయన సేవలను కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో
## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి అగ్నిమాపక కేంద్రం నందు రహదారుల భవనాల శాఖ కామారెడ్డి వారికి తేదీ 22 .5. 2025 నాడు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అగ్నిమాపక శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు దీనిలో భాగంగా జిల్లా అగ్నిమాపక అధిపతి ఆర్ సుధాకర్ మరియు ఎస్ఐ అబ్దుల్ సలాం మరియు ఇతర అగ్నిమాపక సిబ్బంది సహాయంతో ఆర్ అండ్ బి శాఖ అధికారులకు డి రమాదేవి ఏఈ తురబ్ మరియు డీఈవో సంతోష్ గార్లకు సిబ్బందికి క్రింది విషయాలను అవగాహన కల్పించడం జరిగింది. వంటగది సిలిండర్ లీకేజీ తినేసోడాతో ఆర్పీ వేసే పద్ధతి ఆయిల్ ఫైర్లను మరింత అప్పి ఆర్పి వేయడం ఏర్పాట్లు పిడుగుపాటు సమయంలో పాటించవలసిన మెలకువలు వివిధ రకాల అన్ని ప్రమాదాలపై ఉపయోగించే వస్తువుల పై అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అన్యమపక అధికారులు సుధాకర్ రావు ఎస్ఐ అబ్దుల్ సలాం ఇతర జ్ఞాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన వీర జవానుల కు
## మద్దతు తెలిపిన తపస్ కామారెడ్డి జిల్లా శాఖ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పహెల్గామ్ లో జరిగిన ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ భారత ప్రభుత్వం చేపట్టి న ఆపరేషన్ సిందూర్ లో వీరమ రణం పొందిన అమరవీర జవానుల కు ఘన నివాళ్లు అర్పిస్తూ ,పాకిస్తాన్ లోని ఉగ్రముఖలను మట్టు పెట్టి తల్లి భారత మాత నుదుట సిందూరాన్ని దిద్దిన వీర జవానుల కు అభినందనలు తెలియ చేసినకామారెడ్డి మండలంలోని, ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ పొందుతున్న ఉపాద్యాయనీ ,ఉపాధ్యాయులు, ఈ కార్యక్రమానికి TPUS కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి,రాష్ట్ర బాధ్యులు రామచం ద్రం, జిల్లా బాధ్యులు, లక్ష్మీ పతి, రాజశేఖర్, పవన్ కుమార్.రమేష్ ,జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ హైస్కూల్ దేవునిపల్లి ,కామారెడ్డి, గర్గుల్ లోని శిక్షణ లోని ఉపాధ్యాయులు. తపస్ జిల్లా శాఖ పాల్గొన్నారు.


## బోధన్ మారుతిమందిరంలో వైశాఖ ఉత్సవం

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో వైశాఖం నచ్చ ఉత్సవ పురస్కరించుకొని పెద్ద హనుమాన్ బ్రహ్మోత్సవము నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో చైత్ర పౌర్ణమినాడు జన్మోత్సవాన్ని నిర్వహిస్తారు. అలాగే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి పున్నూరు గ్రామంలో వైశాఖ మాసంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బోధన్‌లోని దేవాలయంలో మహాభిషేకము, పంచామృతాభిషేకము, ఫలాభిషేకము, క్షీరాభిషేకము, వివిధ రకాల చేత హనుమాన్ భక్తులచే నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ప్రవీణ్ మహారాజ్, గురుస్వాములు కన్నయ్య స్వామి, రాజు స్వామి, మారుతి స్వామి, బోదు శేఖర్, అదనపు కోర్ట్ జడ్జ్ శేష తలప సాయి, భక్తులు పాల్గొన్నారు. నవీన్ స్వామి, ఏటీఎం శ్రీకాంత్ స్వామి, గురు స్వామి శ్రీనివాస్ స్వామి, బోధన్ పట్టణ ఏసిపి శ్రీనివాస్. సీఐ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మత్తు మందు ఇచ్చి ఆవులను
## ఎత్తుకెళ్తున్న - ముఠా గుట్టు రట్టు

**సూర్య - మోపాల్,**



మత్తు మందు ఇంజిక్షన్లు ఇచ్చి ఆవులను ఎట్టుకెళ్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. నిజామాబాద్ పోలీసులు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై ఉండే ఆవులను మత్తు మందు ఇచ్చి ఇన్నోవాలో ఎత్తుకెళ్తున్నారనే సమాచారంతో సీసీఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ తన సిబ్బంది యాదగిరి, సుభాష్, నీలేష్, నరేష్ లతో కలిసి నిఘా ఉంచారు అనంతరం మహారాష్ట్రలోని దెగ్లూర్ లో ఆరుగురు నిధితులు సయ్యద్ ఉమర్, సయ్యద్ అమేర్, అబ్దుల్ కలం, సయ్యద్ సోయబ్, సమీర్ అలీలను పట్టుకున్నారు. అనంతరం దెగ్లూర్ పోలీసులకు అప్పగించినట్లు సీపీ వివరించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రం లొ ఇందిరామ్మా ఇళ్ల లబ్ది దారులకు భూమి పూజ చేసారు, ఇల్లు లేని నీరు పేదలకు ఇల్లు ఇవ్వడం అంటే సోనియామ్మ ఇచ్చిన వరం అంటూ సిఎం రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియచేసారు,ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, మైనార్టీ అధ్యక్షుడు జావిద్, ఈవో రజనీకాంత్ రెడ్డి, యూనిస్ కుందార శ్రీనివాస్ మజార్, రియాజ్, విద్యాసాగర్, తేజ, బిట్టు,గోపు ఉషన్న ధన్ పాల్ సాయన్న, రియాజ్, వీడీసీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగమడుగు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన

# రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ 476 కోట్లతో నాగమడుగు ఎత్తిపోతల పథకం

**సూర్య నిజాంసాగర్-**

మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులో మంజీరా నదిపై నిర్మిస్తున్న నాగమడుగు ఎత్తిపోతల పథకం పనులను రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ వెంకటకృష్ణ గురువారం పరిశీలించారు. మొదటగా నిజాంసాగర్ ప్రాజెక్టును, ప్రాజెక్టుపై ఉన్న వరద గేట్లను ఆయన పరిశీలించి వివరాలను సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు అనంతరం నాగమడుగు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించి నాగమడుగు ఎత్తిపోతల పథకం పనులను చేస్తున్న మేఘ కంపెనీ ఇంజనీర్లను పనులు జరుగుతున్న తీరును వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు వద్ద పంప్ హౌస్ నిర్మాణ పనులను, పనులు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు.నాగమడుగు ఎత్తిపోతల పథకం పనులను నాణ్యతగా చేయాలని, నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. నాణ్యమైన స్టీల్, సిమెంట్, ఇసుకను, వాడాలన్నారు వర్షాకాలం వస్తున్నందున పనులను వేగవంతం చేయాలని సూచించారు. నాగమడుగు ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 476 కోట్ల రూపాయలను మంజూరు చేయగా వాటిలో నుండి 339 కోట్ల రూపాయలను ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం కేటాయించారని,మిగతా 137 కోట్ల రూపాయలు భూసేకరణ,జీఎస్టీ ట్యాక్స్ లకు పోతాయన్నారు. నాగమడుగు ఎత్తిపోతల పథకం వద్ద ఒక పంప్ హౌస్ ను, పిట్లం మండలంలో ఒక పంప్ హౌస్ ను నిర్మిస్తారన్నారు.400 మీటర్ల పొడవున చెక్ డ్యామ్ నిర్మించడం జరుగుతుందని, 36 కిలోమీటర్ల కెనాల్ కాల్వలు ఉంటాయన్నారు, ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కామారెడ్డి చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, బాన్సువాడ నీటిపారుదల శాఖ ఎస్ ఈ రాజశేఖర్, క్వాలిటీ కంట్రోల్ ఈఈ భూంరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ డిఈఈ దత్తాత్రేయ, డిప్యూటీ ఈఈ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఈఈ సోలామాన్, నీటిపారుదల శాఖ ఏఈలు రాజ్ కమల్, శివకుమార్, అక్షయ్,సాకేత్, మెగా కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ సమీర్, సైట్ ఇంజనీర్ సతీష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## 70 కోట్ల తో నిర్మాణ దశలో ఉన్న (ఏ టి సి )అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి , పట్టుదల తో, అనేక ప్రయత్నాల ఫలితంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టాటా సంస్థ సహకారంతో ఎల్లారెడ్డి ఐటిఐ కాలేజీని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ( ఏ టి సి) గా అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్న విషయం విధితమే. ప్రస్తుతం 70 కోట్ల రూపాయల నిధులతో వేగంగా కొనసాగుతున్న ఈ కేంద్రం నిర్మాణ పనులను ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గురువారం సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఇది మా నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్‌కు దారి చూపే కీలక అడుగు. నా కోరికను, స్థానిక యువత మనసులోని ఆవేదనను గౌరవించి



ఎల్లారెడ్డికి ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎల్లారెడ్డి నియోజక వర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది పూర్తి కావడంతో పేద విద్యార్థులకు ఆధునిక, నాణ్యమైన, ప్రాక్టికల్ శిక్షణ అందుతుంది. యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అని తెలిపారు.ఈ సందర్భనలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల, టౌన్ కురుమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్, అధ్యక్షులు, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ సొసైటీ వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్, మాజీ జెడ్ పిటిసి చిన్న బాలి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, విద్యాసాగర్, గాదె తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత, మహిళ కాంగ్రెస్ నాయకురాలు అరుణ, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ గౌల పల్లి మల్లేష్, తోపాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు,, అశిలీ అశోక్, బెస్త సతీష్, బేస్తామహేష్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలతొ పాటు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ భూమి పూజ చేసి మార్కౌట్ ఇచ్చారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకర్ గౌడ్,సుప్పాల రాజు,ఇందిరమ్మ కమీటి సభ్యులు కిరణ్, గ్రామపంచాయతీ సిబ్బంది బట్టు సాయిలు, మునీర్, గ్రామస్తులు ఉన్నారు.

## ఆర్మూర్ లో భారీ వర్షం...రోడ్లు జలమయం.. ఇళ్లల్లోకి చేరిన నీరు

**సూర్య, ఆర్మూర్**



అల్ప పీడనం వల్ల కురుస్తున్న అకాల వర్షంతో ఆర్మూర్ పట్టణం అతలాకుతలమైంది. 63వ నెంబరు జాతీయ రహదారి పై కురిసిన వర్షం నీరు నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దుకాణ సముదాయాల ఎదుట నిలిపిన మోటర్ బైక్ లు కార్లు టైర్ల వరకు మునిగిపోయాయి. అదేవిధంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఇళ్లల్లోకి వర్షం నీరు వచ్చాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎక్కువ ఎత్తులో బిటి రోడ్లు నిర్మాణం చేపట్టడంతో పాటు రోడ్డు కింద నుంచి కల్వర్టులను నిర్మించకపోవడంతో వరద నీరు రోడ్డుపై నిలిచి ఇళ్లల్లోకి చేరుతున్నాయి. భారీగా వర్షం కురియడంతో చిన్నచిన్న గుంతల్లో నీరు నిండిపోయాయి. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కొన్ని వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డు పైనే నీరు నిలిచాయి. కొన్ని ప్రాంతాల్లో వేసిన మట్టి రోడ్లు వర్షానికి భయంకరంగా తయారయ్యాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. రోడ్లన్నీ చిత్తడి మయంగా మారి నడవలేని పరిస్థితులు నెలకొన్నాయి. అనుకోకుండా కురుస్తున్న అకాల వర్షం వల్ల కూలి పనులు దొరకక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మునిసిపల్ పరిధిలోని వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## లేఔట్ సర్వే భూమిని తనిఖీ చేసిన అధికారులు

**సూర్య రెంజల్**



మండల కేంద్రం లోని సర్వే నెంబర్ 341 లో భూమిని రెవెన్యూ అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తనిఖీ చేపట్టారు. గురువారం రెంజల్ మండల తాహసిల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్నటువంటి సర్వేనెంబర్ 341లో ఇటీవల చేపట్టినటువంటి లేఅవుట్ జిల్లా అధికారులు తనిఖీ చేపట్టారు. ఇరిగేషన్ అధికారి ప్రవీణ్ తోపాటు జిల్లా అదనపు కలెక్టర్ సరిహద్దు ప్రాంతాలను పరిశీలించారు. సన్ సిటీ అనే పేరిట ప్లాట్లను చేసి విక్రయిస్తున్న సర్వే నంబర్ లోని సరిహద్దుకు మించి లేఅవుట్ చేపట్టిన దానికి సర్వే చేపట్టి సరిహద్దులను చూపించినట్లు అధికారులు తెలిపారు. వీరి వెంట రెంజల్ తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఆర్ ఐ రవికుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య నిజాంసాగర్ -**

మండల కేంద్రంలోని బంజపల్లి లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ తో కలిసి భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భీంరావు, ప్రజాపండరి,అనీస్, సత్య గౌడ్, రాములు, మహేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి సంఘమంలో స్నానం ఆచరించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య ఇందూర్:**



తెలంగాణ దక్షిణ కాశిగా పేరొందిన కాళేశ్వరం త్రివేణి సంఘమం సరస్వతి పుష్కరాలలో ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా పుణ్య స్నానం ఆచరించిన అనంతరం ముక్తీశ్వర క్షేత్రాన్ని దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ దక్షిణ కాశిగా పేరొందిన కాళేశ్వరం గోదావరి, ప్రాణహిత నదులతో పాటు సరస్వతి నది కూడా అంతర్వాహినిగా కలిసే ఈ పవిత్ర స్థలం తెలంగాణకు ప్రత్యేకం అన్నారు.కాళేశ్వరం త్రివేణి సంఘమం వద్ద 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతి పుష్కరాలలో నది స్నానం ఆచరించడం వల్ల పాపాలు తొలిగి పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం అన్నారు.భారతదేశంలో ముఖ్యమైన పండుగలలో ఇది ఒకటన్నారు తెలంగాణ నలుమూలల నుండే కాకుండా ప్రక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం విశేషం అన్నారు.సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అంకాపూర్ చిన్నారి ప్రతిభ రవీంద్ర భారతిలో నృత్య ప్రదర్శన

**సూర్య,ఆర్మూర్ ప్రతినిధి**




ఆర్మూర్ మండలంలోని ఆదర్శ గ్రామమైన అంకాపూర్ కు చెందిన ఎనిమిది ఏళ్ల చిన్నారి జయారెడ్డి నృత్యంతో ఆకట్టుకుంది. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగిన నాట్య ప్రదర్శనలో ప్రతిభను కనపర్చి అబ్బురపరిచింది.కాగా అతి తక్కువ సమయంలో నాట్యాన్ని నేర్చుకొని తొలి ప్రయత్నంలోనే శభాష్ అనిపించి అవార్డు అందుకుంది. రాష్ట్రంలోని అద్భుత కళావేదికైనా రవీంద్ర భారతి వేదికగా అద్భుతంగా నృత్య ప్రదర్శన చేసి మెమొంటోలను సొంతం చేసుకుంది. కాగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కూతురైన ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి ఏకైక కూతురు జయారెడ్డి. స్వయాన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మనమరాలు.ఈ చిన్నారి చూపిన ప్రతిభ పట్ల ఆర్మూర్ ప్రాంతంలోని పలు రంగాల ప్రముఖులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ


**సూర్య- నవీపేట్:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి ఇంటి నిర్మాణ కల నెరవేరు స్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిం దే. అందులో భాగంగా మండలం లో గల యంచ గ్రామంలో మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పంచాయతీ కార్యదర్శి సుధారాణి తో కలిసి ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మాజీ, సాయిలు, విజయ్ కుమార్, లక్ష్మణ్, బాబురావు, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరిక

**సూర్య నిజాంసాగర్**



పిట్లం మండల కేంద్రంలో గురువారం ఎస్సీ కాలనీకి చెందిన గైని రమేష్, గైని ప్రకాష్, గుడి తండాకు చెందిన హెచ్ బాల్ సింగ్ లు బి ఆర్ఎస్ పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చేస్తున్న అభివృద్ధి పనులు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగి హన్మాండ్లు, మోహన్ రెడ్డి, దయానంద్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేను బతికినంతవరకూ ఎల్లారెడ్డికి

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తీసుకురావడమే నా లక్ష్యం

**- ఎమ్మెల్యే మదన్ మోహన్**

**- ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని గ్రామాలకు చెందిన 350 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఇందిరమ్మ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదల సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింది. గత ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి అని తెలిపారు. ప్రజలకు సొంత ఇంటి ఒక కల. ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గృహ నిర్మాణ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మా రెడ్డి రజిత, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్, మా రెడ్డి వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఉషా గౌడ్, చిన్న బాలి సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్, మంచిర్యాల విద్యాసాగర్, గాదే తిరుపతి, వెల్లుట్ల ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కొయ్యల రాజా గౌడ్ మాజీ ఎంపీటీసీ శకావతలి, వెల్లుట్ల సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ మహిళ నాయకురాలు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి 8 వ వార్షికోత్సవం

**- వార్షికోత్సవంలో పాల్గొన్న జాగృతి రాష్ట్ర యువ అధ్యక్షుడు సంపత్ గౌడ్**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి 8 వ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ వేడుకల్లో జాగృతి రాష్ట్ర యువ అధ్యక్షుడు సంపత్ గౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు పడాలని వేడుకున్నారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు సంపత్ గౌడ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు యాద గౌడ్, జనరల్ సెక్రెటరీ వంశీకృష్ణ గౌడ్,గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, మచందర్ గౌడ్,సంతోష్ గౌడ్,సాయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి 8వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి 8వ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ను గౌడ సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మండల గౌడ సంఘ అధ్యక్షులు యాద గౌడ్, నాగిరెడ్డిపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వంశీకృష్ణ గౌడ్, గౌడ సంఘం ప్రెసిడెంట్ మచ్చందర్ గౌడ్, క్యాషియర్ యాద గౌడ్, మహేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్, పోష గౌడ్ ,వెంక గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## అదుపుతప్పి వడ్ల లారీ బోల్తా

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రామాలయం వద్ద గురువారం సాయంత్రం ప్రధాన రహదారిపై వడ్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. నాగిరెడ్డిపేట్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని నింపుకొని బిచ్కుంద మండలానికి రైస్ మిల్ కు వెళుతుండగా హైదరాబాద్ - బోధన్ ప్రధాన రహదారిపై మండల కేంద్రంలోని రామాలయం వద్ద వడ్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ జాఫర్ స్వల్పంగా గాయపడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం స్థానికులు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## భావి తరాలకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు

**సూర్య,రాయికల్**



భావి తరాలకు మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు డాక్టర్ పడాల తిరుపతి అన్నారు.రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణా సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన డా.తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులు అని,భావి తరాలకు మార్గదర్శకులు అని, విద్యారంగంలో వస్తున్న మార్పులను స్వాగతించాలని ఆయన అన్నారు.నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి కృషి చేసినప్పుడు,విద్యారంగంలో చెరుగని ముద్ర వేయగలరని అన్నారు.తాను చదివిన పాఠశాలకు తాను అతిథిగా హాజరు కావడం తన గురువుల ఆశీర్వాదం వల్లనే అని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులలో ప్రేరణ కల్పించిన తిరుపతిని అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్,జిల్లా రిసోర్స్ పర్సన్ రాజేందర్,మండల రిసోర్స్ పర్సన్లు వేల్పుల గంగారాజం,దొంతి సతీష్,ఎలిగేటి నరేష్,జితేందర్, ఉషకోల రాము, హరికృష్ణ,రాజ్ మహ్మద్,సీసీవో వెంకటేశ్వరరావు,సీఆర్పీలు కుడుకల రవీందర్, సత్యనారాయణ, శ్రీనివాస్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డివర్మ

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త, దళిత వైతాళికుడని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కొనియాడారు.గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు.స్వాతంత్ర్య రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు,అసమానతలు,మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని వెల్లడించారు.

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల**



భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యాక్రమములో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ దళిత ఉద్యమానికి పునాదులు వేసిన ప్రముఖ సంఘ సంస్కర్త. హైదరాబాద్ సంస్థానంలో ఆయన చేసిన కృషి సామాజిక న్యాయం, విద్యా అభివృద్ధి, దురాచారాల నిర్మూలన వంటి అనేక రంగాల్లో మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. మొదట దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం మే 22న ఆయన జయంతిని ఘనంగానిర్వహిస్తున్నామని అన్నారు. భాగ్యరెడ్డివర్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో SB డిఎస్పి వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, RSI రమేష్, DPO,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సీసి రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల విలువగల సిసి రోడ్ డ్రైనేజ్ పనులను స్థానిక బిఆర్ఎస్ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకునె నాయకుడు ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అని అన్నారు. మార్నింగ్ వాక్‌లో కాలనీ వాసులు సమస్యలను తెలుపగా పరిష్కారిస్తాని హామీ ఇచ్చారని నేడు సీసి పనులు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కాలనీ వాసులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు లింగస్వామి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మణ్, నాయకులు బద్దినపల్లి ప్రేమ్, డబ్బా రమేష్ రెడ్డి, కొమ్ముల జీవన్ రెడ్డి, కోడూరి బిక్షపతి, నల్ల రాజేశ్వర్, దళిత రాజు, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసిపిగా వి. మాధవి నియామకం

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిసిన వి. మాధవి**

**సూర్య కరీంనగర్**



హుజురాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి)గా వి.మాధవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా, ఆమె కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏసిపి మాధవి, కమిషనర్ గౌష్ ఆలంకు పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఏసిపి మాధవికి శుభాకాం క్షలు తెలియజేస్తూ, ఆమెకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. హుజురాబాద్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మాధవి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఏసిపి మాధవి మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంతంలో ప్రజలకు అందు బాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మార్గదర్శనంలో పని చేస్తానని ఆమె పేర్కొన్నారు.